• డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ సమీపంలో బీఆర్ఎస్ సర్కారు నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు గంటలపాటు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. దీంతో రెండు గంటలపాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మార్గంలో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. - గజ్వేల్

• సర్పంచ్ ఇంటి ఎదుట దళితుల బైఠాయింపు

సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం తోర్నాల గ్రామానికి చెందిన పలువురు దళితులు మంగళవారం తోర్నాల సర్పంచ్ తాళ్లపల్లి రాజమ్మ ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. రెండేండ్ల క్రితం దళితబంధు ఇప్పిస్తానని చెప్పి సర్పంచ్ కుమారుడు భిక్షపతి ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసినట్టు వాపోయారు. డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. - మద్దూరు (ధూళిమిట్ట)

• పత్తి కొనాలని రైతుల రాస్తారోకో

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. మిల్లుల్లో పత్తి నిల్వలు పేరుకుపోయినందున కొనుగోళ్లు నిలిపివేస్తున్నామంటూ టోకెన్లు ఇవ్వకపోవడంపై రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్ యార్డు సీపీవో హామీతో అప్పటివరకు యార్డుకు వచ్చిన వాహనాలకు టోకెన్లు ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. - చెన్నూర్ రూరల్

• జీతాలివ్వట్లేదు.. బతికేదెలా?

కొన్ని నెలలుగా తమకు వేతనాలు ఇవ్వడం లేదని, ఇలాగైతే తాము బతికేదెలా? అని కామారెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు కామారెడ్డిలోని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఎమ్మెల్యే హామీతో వారు ఆందోళన విరమించారు. - కామారెడ్డి

అధికారికంగా గద్దర్ జయంతి : మంత్రి జూపల్లి

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): ఉద్యమకారుడిగా, విప్లవ కవిగా తన జీవితాన్ని పీడిత ప్రజల కోసం త్యాగం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రవీంద్రభారతిలో గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని వెల్లడించారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగించాలని గద్దర్ తన జీవితాంతం పరితపించి, తన గళంతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు.

తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు భూమి

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ)/సిటీబ్యూరో: ప్రముఖ ప్రజా గాయకుడు దివంగత గద్దర్ విగ్రహ ఏర్పాటుకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో 1,076 గజాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ఆ గ్రామంలోని సర్వే నెంబర్ 323/14లో హెచ్ఎండీఏ భూమిని కేటాయించి, ప్రక్రియను పూర్తి చేయాలని హెచ్ఎండీఏకి సూచించారు.

నారా భువనేశ్వరికి తప్పిన ప్రమాదం

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నుంచి ఏపీలోని గన్నవరం బయలుదేరి వెళ్లిన ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం ల్యాండింగ్ సమయంలో వీల్ తెరుచుకోలేదు. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని వెంటనే టేకాఫ్ చేశారు. సుమారు 20 నిమిషాలపాటు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత వీల్ తెరచుకోవడంతో సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, ఇతర ప్రయాణికులంతా సురక్షితంగా బయటకు వచ్చారు.

ఉస్మానియా భవనం దవాఖానకు పనికిరాదు

నిపుణుల కమిటీ నివేదికపై హైకోర్టుకు ఏజీ వివరణ

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): ఉస్మానియా దవాఖాన భవనం వినియోగించడానికి పనికిరాదని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చినట్టు ప్రభుత్వం హైకోర్టుకు వెల్లడించింది. ఇద్దరు సభ్యుల నిపుణుల కమిటీ నివేదికపై మంగళవారం అడ్వొకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు. భవనాన్ని దవాఖాన కోసం వినియోగించొద్దని, శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మించాలని కొందరు, చారిత్రక భవనం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని మరికొందరు వేసిన వేర్వేరు వ్యాజ్యాలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. పిల్స్‌పై తుది విచారణను ఫిబ్రవరి 12న చేపడతామని హైకోర్టు ప్రకటించింది.

చైర్‌పర్సన్‌పై వీగిన అవిశ్వాసం

- నర్సంపేట మున్సిపాలిటీకి హాజరుకాని కౌన్సిలర్లు
- బీఆర్ఎస్‌కు 14 మంది కౌన్సిలర్ల రాజీనామా

నర్సంపేట, జనవరి 30: వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా, ఇందులో 18 బీఆర్ఎస్, ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్‌పై సొంతపార్టీ కౌన్సిలర్లే 15 మంది అవిశ్వాసం పెడుతున్నట్టు కలెక్టర్‌కు కొన్ని రోజుల కిందట ఫిర్యాదు చేశారు. ఎన్నికల అధికారి, ఆర్డీవో కృష్ణవేణిని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. బీఆర్ఎస్‌కు చెందిన 14 మంది కౌన్సిలర్లకు మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి విప్ జారీ చేయడంతో వారు సమావేశానికి గైర్హాజరయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు కూడా ఎన్నికకు దూరంగా ఉంటామని మొదలే ప్రకటించారు. దీంతో చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్టు అధికారులు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి చైర్‌పర్సన్ పోకడలను నియంత్రించలేదని పేర్కొన్నారు. అందుకు నిరసనగా తాము బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు 14 మంది కౌన్సిలర్లు ప్రకటించారు.

'యునైటెడ్ పూలే ఫ్రంట్' ఆవిర్భావం

- భారత జాగృతి సమన్వయంతో యూపీఎఫ్ ఉద్యమాలు
- త్వరలో సంయుక్త కార్యాచరణ
- ఇందిరా పార్కు వద్ద మహాధర్నా
- భారత జాగృతి అధ్యక్షురాలు కవితను కలిసిన బీసీ సంఘాల నాయకులు
- పూలే విగ్రహాన్ని సాధించి తీరుతామన్న ఎమ్మెల్సీ కవిత

బంజారాహిల్స్‌లోని తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం మేధావులు, బీసీ సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి భారత జాగృతి చేపట్టిన ఉద్యమానికి సంఘీభావంగా అన్ని బీసీ సంఘాల నాయకులు ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి అభినందించారు. తెలంగాణ బీసీ హక్కుల కోసం ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సుదీర్ఘ చర్చల అనంతరం బీసీ డిమాండ్ల పరిష్కారం కోసం 'యునైటెడ్ పూలే ఫ్రంట్' (యూపీఎఫ్) పేరిట ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఫిబ్రవరి రెండో వారంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి అన్ని బీసీ సంఘాలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తామని ప్రకటించారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం ఫిబ్రవరి 5 నుంచి 10 మధ్య అన్ని జిల్లాలతోపాటు విశ్వవిద్యాలయాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 11న పూలే జయంతిలోగా ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని భారత జాగృతి డిమాండ్ చేసిన మరునాడే సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి బీసీల జనగణన, రిజర్వేషన్లపై చర్చించారని గుర్తు చేశారు. ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన 9 తీర్మానాలకు విశేష స్పందన వస్తున్నదని, మంత్రులు తమపై విమర్శలు చేస్తున్నారంటే బీసీ ఎజెండాపై కదలిక వస్తున్నట్టు అర్థమని పేర్కొన్నారు. తమ డిమాండ్లకు బీఆర్ఎస్‌తోపాటు సీపీఐ, సీపీఎం వంటి వామపక్ష పార్టీల నుంచి మద్దతు లభించిందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని సాధించిన భారత జాగృతి సంస్థ పూలే విగ్రహం కోసం కూడా పోరాటం చేసి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కవితను కలిసిన వారిలో బీసీ నాయకులు వీ ప్రకాశ్, గట్టు రామచందర్‌రావు, పల్లె రవికుమార్‌గౌడ్, జూలూరి గౌరీశంకర్, ఆంజనేయులుగౌడ్, గెల్లు శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్‌గౌడ్, విప్లవ్‌కుమార్, రాజారాం యాదవ్, సర్దార్ రవీందర్‌సింగ్, దావ సురేశ్, మఠం భిక్షపతి, భారత జాగృతి నాయకులు రాజీవ్‌సాగర్, నవీన్ ఆచారి, పద్మశాలి సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ తదితరులు ఉన్నారు.

13వ బుద్ధిస్ట్ కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానం

ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నాందేడ్ జిల్లా కినావట్‌లో నిర్వహించనున్న 13వ బుద్ధిస్ట్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశాలను ప్రారంభించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బౌద్ధ ధర్మ పరిషత్ ఈ సందర్భంగా ఆహ్వానించింది.

కాంగ్రెస్ నాయకుడు వేధిస్తున్నాడని..

- ఆశ వర్కర్ ఆత్మహత్యాయత్నం
- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సమక్షంలోనే ఘటన

ఆశ వర్కర్ వెంకటలక్ష్మిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నిడమనూరు, జనవరి 30: కాంగ్రెస్ నాయకుడు వేధిస్తున్నాడని ఆరోపిస్తూ ఆశ వర్కర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం పార్వతీపురంలో మంగళవారం చోటుచేసుకున్నది. గ్రామంలో ఇటీవల విష జ్వరాలు ప్రబలగా.. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆశ వర్కర్ సంకూరి వెంకటలక్ష్మి తనను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ బ్లేడుతో ఎడమ చేతిపై కోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. అధికారులు వెంటనే ఆమెను పక్కకు తీసుకెళ్లి ప్రైవేటు వైద్యుడిని రప్పించి చికిత్స అందించారు. విధి నిర్వహణ విషయంలో జిల్లా ఉన్నతాధికారులకు కాంగ్రెస్ నాయకుడు తరుచూ ఫిర్యాదు చేస్తున్నట్టు వెంకటలక్ష్మి తెలిపింది. వ్యక్తిగత కక్షతో తనను ఉద్దేశపూర్వకంగా వేధిస్తుండటంతో ఆత్మహత్యాయత్నం చేసినట్టు ఆమె పేర్కొంది. ఎమ్మెల్యే అక్కడే ఉన్నా కనీసం పట్టించుకోలేదని, ఏమైందని అడుగలేదని వాపోయింది. ఈ విషయమై కాంగ్రెస్ నాయకుడు సత్యం స్పందిస్తూ గ్రామంలో విష జ్వరాల తీవ్రతను తగ్గించేందుకు పలు సూచనలు చేశామని, వ్యక్తిగతంగా తాను ఎవరిపైనా ఫిర్యాదులు చేయలేదని అన్నారు. ఆశ వర్కర్ వెంకటలక్ష్మిని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యంతో ఉండాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పేగులు బయటపడ్డ వ్యక్తికి పునర్జన్మ

- నిర్మల్ ప్రభుత్వ దవాఖాన డాక్టర్ల ఘనత
- వైద్యులకు వెల్లువెత్తుతున్న అభినందనలు

చికిత్స అనంతరం కోలుకున్న వెంకటేశ్‌ను చూపిస్తున్న వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 30: 'వైద్యో నారాయణో హరీ' అన్నారు పెద్దలు. ఈ పదం నిర్మల్ ప్రభుత్వ వైద్యులకు అతికినట్టు సరిపోతున్నది. గొడ్డలి దాడిలో పేగులు బయటపడిన వ్యక్తి దవాఖానకు రాగా.. నిర్మల్ ప్రభుత్వ దవాఖాన వైద్యులు హైదరాబాద్‌కు పంపించకుండా స్థానికంగానే అతనికి మెరుగైన వైద్యం అందించి పునర్జన్మను ప్రసాదించారు. పూర్తిగా కోలుకున్న ఆ వ్యక్తిని వైద్యులు మంగళవారం డిశ్చార్జి చేశారు. ఈ మేరకు నిర్మల్ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సునీల్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 12న ఆదిలాబాద్‌కు చెందిన వెంకటేశ్ నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి గుడి వద్ద గొడ్డలి దాడికి గురయ్యాడు. ఈ దాడిలో అతని కడుపులోని పేగులు బయటపడ్డాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం నిర్మల్ దవాఖానకు తీసుకొచ్చారు. ప్రాణాపాయ స్థితిలో దవాఖానకు వచ్చిన వెంకటేశ్‌ను హైదరాబాద్‌కు తరలించాల్సి ఉన్నా.. ఇక్కడి వైద్యులు అతడిని నిర్మల్ దవాఖానలోనే అడ్మిట్ చేసుకుని మెరుగైన చికిత్స అందించారు. అతడి ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం వెంకటేశ్ పూర్తిగా కోలుకోగా మంగళవారం డిశ్చార్జి చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి చికిత్స చేసి పునర్జన్మ ప్రసాదించిన వైద్యులను సూపరింటెండెంట్ అభినందించారు. ఈ సమావేశంలో వైద్యులు గణేశ్, రమ్య, పల్లవి, ఓటీ అసిస్టెంట్లు మనోహర్, షాహిదా, ముఖేశ్ పాల్గొన్నారు. అలాగే స్థానికంగానూ వైద్యులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఎలుగుబంటి కలకలం

రెండు రోజుల్లో ఇద్దరిపై దాడి

చండ్రుగొండ, జనవరి 30 : దారితప్పిన ఓ ఎలుగుబంటి రెండు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. మద్దుకూరులో వాకింగ్‌కు వెళ్లిన నల్లమోతు రామారావుపై దాడి చేసి 24 గంటలు గడవకముందే మంగళవారం చండ్రుగొండలోని అంబేద్కర్ కాలనీలో కంచర్ల తిరుపతి ఇంట్లోకి చొరబడింది. తిరుపతి ఇంటి ఆవరణ నుంచి బయటకు వస్తుండగా ఒక్కసారిగా అతడి కాళ్లపై దాడి చేసింది. బాధితుడు వెంటనే తేరుకొని అరవడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమయ్యారు. దీంతో ఎలుగుబంటి అక్కడి నుంచి పొలాల్లోకి పారిపోయింది. బాధితుడు చికిత్స పొందుతున్నాడు. ఎలుగుబంటిని త్వరలోనే పట్టుకుంటామని, నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నామని ఎఫ్‌డీవో కోటేశ్వరరావు తెలిపారు.

యూట్యూబ్‌లో చూసి కాపర్ వైర్ చోరీ

- ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి దొంగలిస్తున్న ముఠా అరెస్ట్
- రూ.3 లక్షల విలువైన వైర్లు స్వాధీనం

మిర్యాలగూడ, జనవరి 30: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి దానిలోని వైర్లు, ఆయిల్‌ను దొంగలిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను మంగళవారం అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి రెండు బైక్‌లపై వస్తున్న యువకులు పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించారు. నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన కుంచం కోటేశ్, రూ పాని గోపి, రూపాని నాగయ్య, వరికుప్పల శ్రీను, వరుసు నాగరాజు, కుంచం విజయ్ ముఠాగా ఏర్పడి యూట్యూబ్‌లో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ తీయడం ఎలా? అని తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్, ఆయిల్‌ను చోరీ చేసేవారు. మిర్యాలగూడ మండలంలో రెండు, వేములపల్లిలో రెండు, త్రిపురారంలో రెండు, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఒకటి మొత్తం ఏడు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి చోరీకి పాల్పడినట్టు డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి 305 కిలోల కాపర్ వైర్, మూడు బైక్‌లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిని రిమాండ్‌కు తరలించారు.

ఎస్సై తిట్టాడని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

తెలకపల్లి, జనవరి 30: ఎస్సై తిట్టాడంటూ ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలో చోటుచేసుకున్నది. గౌతంపల్లికి చెందిన కాటమోని మల్లేశ్ భార్య జంగమ్మకు, పక్క పొలం వారితో పశువుల విషయంలో గొడవ జరిగింది. పక్క పొలానికి చెందిన రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, మల్లేశ్‌ను ఎస్సై రామేశ్వర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌ను పిలిపించుకొని విచారణ చేశారు. దీంతో ఎస్సై తనను దూషించాడని మనస్తాపానికి గురైన మల్లేశ్ స్టేషన్ నుంచి బయటకు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు తరలించారు.

అన్నారంలో ఇన్వెస్టిగేషన్ పనులకు ఆటంకం

బరాజ్‌లోని నీటిని వదిలితేనే సాధ్యం • ప్రస్తుతం 2.75 టీఎంసీల నీటి నిల్వ

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 30 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం (సరస్వతి) బరాజ్‌లో నీటి నిల్వ.. ఇన్వెస్టిగేషన్ పనులకు ఆటంకంగా మారింది. బరాజ్‌లోని నీటిని బయటికి పంపితేనే ఏజెన్సీ సంస్థ పార్సన్ ఇన్వెస్టిగేషన్ పనులను ప్రారంభించనున్నది. అన్నారం బరాజ్‌లోని నీటిని బయటికి పంపితే దిగువన ఉన్న మేడిగడ్డ బరాజ్ వద్ద జరుగుతున్న ఇన్వెస్టిగేషన్ పనులు నిలిచిపోయే అవకాశం ఉన్నది. మేడిగడ్డ బరాజ్ వద్ద 6, 7వ బ్లాకుల వద్ద ఏజెన్సీ సంస్థలు డైనాసర్, హట్సన్ సంస్థలు ఇన్వెస్టిగేషన్ పనులను కొనసాగిస్తూనే ఉన్నాయి. అక్కడ ఇన్వెస్టిగేషన్ పనులు త్వరతగతిన పూర్తి చేసి కరకట్ట నిర్మాణం జరిపితే అన్నారం బరాజ్‌లోని నీటిని బయటికి పంపనున్నారు. దీంతో అన్నారం బరాజ్‌లో ఇన్వెస్టిగేషన్ పనులకు లైన్ క్లియర్ కానున్నది. మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్ పనుల్లో జాప్యం అన్నారం బరాజ్‌కు శాపంగా మారింది. మూడు నెలలుగా ఏజెన్సీ సంస్థలు విచారణ పేరుతో జాప్యం చేస్తూనే ఉన్నాయి. అన్నారం బరాజ్‌లో 38,28 ఔట్‌లెట్స్ వద్ద ఏర్పడిన సీపేజ్‌లకు ఇప్పటికే గ్రౌటింగ్ పూర్తిచేశారు. ప్రస్తుతం బరాజ్‌లో 2.75 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఈ నీటిని బయటికి వదిలితే పార్సన్ సంస్థ బరాజ్‌లో ఇంకా ఏమైనా లోపాలు ఉన్నాయా అనే విషయమై ఇన్వెస్టిగేషన్ ప్రారంభించనున్నది.

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ - మూసాపేట | తాళ్ళూరి ఎ/సి - ఐ.సి.ఐ.ఎల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | టివోలి - సికింద్రాబాద్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంత్రామాల్ - అత్తాపూర్ | సిటీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధ - శాలిబండ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి | ఐవాక్స్ - బంజారాహిల్స్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పివిఆర్ - మూసారంబాగ్ | సత్యనెక్లెస్ మాల్ - కూడిగూడ | పీవీఆర్ ప్లాటినమ్ ఎ/సి - కొంపల్లి
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ పివిఆర్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ పివిఆర్ - ఐడిపిఎల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | మీరజ్ పివిఆర్ - చందానగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి | పివిఆర్ మూవీస్ ఎ/సి - ఆర్.సి.పురం
PVR CCPL - మల్కాజ్‌గిరి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ప్రతిమా ఎ/సి - కరీంనగర్ | జెడ్ ఎ/సి - చందానగర్
పివిఆర్ యస్2 - వరంగల్ | పివిఆర్ సినిమాస్ ఎ/సి - ఆర్మూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
శ్రీదేవిమాల్ - హన్మకొండ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ముక్త శ్రీనివాస్ - కరీంనగర్ | తిరుమల - మహబూబ్‌నగర్
తిరందాజ్ ఎ/సి - కరీంనగర్ | కాన్‌ప్లెక్స్ ఎ/సి- కోదాడ
రీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | విస్ట్రాన్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ

విజయవంతమైన 3వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.10,2.40,6.10,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00PM | PVR ఎస్2 - మల్లాపూర్ 4.20PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.30PM
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.50PM | మంత్రామాల్ - అత్తాపూర్ 4.25PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.25PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25PM | అశోక - వై.జంక్షన్ 4.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 3.55PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.30PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 4.20PM | మీరజ్ - ఐడిపిఎల్ 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30PM | మీరజ్ - చందానగర్ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.30PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.35PM

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | సినీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | సుధ - శాలిబండ | సిటీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఐవాక్స్ - బంజారాహిల్స్ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | జి.ఎస్.ఎమ